కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జనవరి 10 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాగ్‌సాన్‌పల్లి సర్పంచ్ ఎల్లమయ్య, ముట్రాజ్‌పల్లి ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మధనానంద ఆశ్రమంలో ఆరాధనోత్సవాలు

మాధవానంద సరస్వతీ స్వామితో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, జనవరి 10 : కొల్చారం మండలం రంగంపేట శివారులోని మధనానంద ఆశ్రమంలో శ్రీకృష్ణానంద సరస్వతీస్వామి ఆరాధనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి హాజరై ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామిని దర్శించుకుని, ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్, బి నాయకులు కాశీనాథ్, నర్సింహారెడ్డి, నవీన్‌రావు, ఆంజనేయులు, దుర్గేశ్ గౌడ్, రమేశ్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు పంట మార్పిడి పాటించాలి

రామాయంపేట, జనవరి 10 : పంటల సాగులో అధిక దిగుబడి సాధించడానికి రైతులు పంట మార్పిడి పాటించాలని ఏవో రాజ్ నారాయణ సూచించారు. వరిపంటలో కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రామాయంపేట, ఝాన్సీలింగాపూర్ గ్రామాలను సందర్శించి పంట సాగులో వచ్చే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రైతులు వరికి తగిన మోతాదులో నీటిని వాడాలి, నీరు ఎక్కువగా పారిస్తే తెగుళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరం పొలానికి కిలో కార్బో ఫ్యూరాన్ గుళికలు చల్లాలని సూచించారు. నాట్ల సమయంలో ఆకుల కొనలను కత్తిరించి నాట్లు వేయాలని వివరించారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న డీఆర్డీవో శ్రీనివాస్

రామాయంపేట, జనవరి 10: ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్నవారందరికీ పని కల్పించాలని ఈజీఎస్ సిబ్బందిని డీఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. రామాయంపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022, 2023 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులన్నీ సక్రమంగా జరిగాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు ఉపాధి పనులను పరిశీలించి, ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. అటవిశాఖకు సంబంధించిన పనులు మండలంలో ఎక్కువగా జరిగాయన్నారు. అవకతవకలకు పాల్పడితే సిబ్బంది నుంచే రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రోజారాణి, డీపీవోలు శ్రీహరి, ప్రభాకర్, రమాకాంత్‌రెడ్డి, ఎంపీపీ నార్సింపేట భిక్షపతి, ఎంపీడీవో ఉమాదేవి, ఏపీవో శంకర్, చెన్నకేశవులు, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎరువుల కొనుగోలుకు 'ఆధార్' తప్పనిసరి

ఫర్టిలైజర్ షాపులో తనిఖీ నిర్వహిస్తున్న ఏడీఏ విజయలక్ష్మి

పాపన్నపేట, జనవరి 10: ఎరువులను కొనుగోళ్లకు ఆధార్ తప్పనిసరి అని ఏడీఏ విజయలక్ష్మి స్పష్టం చేశారు. బుధవారం పాపన్నపేటలోని డీసీఎంఎస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రైతుల ఆధార్ నంబర్‌ను 'ఈ-పాస్' మిషన్‌లో నమోదు చేసిన తర్వాతనే ఎరువులు విక్రయిస్తారన్నారు. ఎరువుల విక్రయాలను క్రమబద్ధం చేయడానికి ఇటీవల ప్రభుత్వం (ఫ్రైవ్స్) ఫర్టిలైజర్ ఇన్‌వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అమలులోకి తెచ్చిందన్నారు. తద్వారా వ్యవసాయాధికారులు వారం రోజుల్లో 10 ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తారని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు ఎరువుల విక్రయాలను మిషన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏడీఏ వెంట పాపన్నపేట మండల వ్యవసాయాధికారి కృష్ణ ఉన్నారు.

అనుమతులు తీసుకోవాలి : డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల

ల్యాబ్‌లో రికార్డును పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల

శివ్వంపేట, జనవరి 10: గ్రామీణ ప్రాంతాల్లో లేదా పట్టణ ప్రాంతాల్లో వైద్యశాలలు, డయాగ్నస్టిక్స్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల హెచ్చరించారు. బుధవారం శివ్వంపేటలోని సాయిరాం నర్సింగ్ హోమ్, శ్రీలక్ష్మీనర్సింహ డయాగ్నోస్టిక్స్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. నర్సింగ్ హోమ్, ల్యాబ్ నిర్వాహకులు అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని, ఇందుకు పది రోజులు గడువు ఇస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల తెలిపారు. ఆమె వెంట ఎంపీహెచ్‌ఈవో దిగంబర్ ఉన్నారు.

ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- మెదక్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపాలి
- అధికారుల సమావేశంలో కలెక్టర్ రాజర్షిషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

హాజరైన అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 10 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలలు వంద ఉత్తీర్ణత సాధించాలని ఇంటర్ విద్యాశాఖ అధికారులను కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఇంటర్‌బోర్డు జిల్లా అధికారి సత్యనారాయణ, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటర్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు సెల్‌ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు.

మెదక్ జిల్లాలోని 63 జూనియర్ కళాశాలల విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి సీ, డీ గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో మొత్తం 13,159 (ప్రథమ సంవత్సరం 6,506, ద్వితీయ సంవత్సరం 6,653) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్స్ ఇస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్జెక్టులవారీగా బేసిక్ లర్నింగ్ మెటీరియల్ ఆవిష్కరించారు. సమీక్షలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి జెమ్లానాయక్, జిల్లా యువజన క్రీడలాధికారి నాగరాజు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అవనీష్‌రెడ్డి, శశిధర్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీదేవితోపాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' నమోదు పూర్తి చేయాలి

- మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్

ప్రజాపాలన దరఖాస్తుల ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్

రామాయంపేట/ నిజాంపేట, జనవరి 10 : ప్రజాపాలన దరఖాస్తు వివరాల నమోదును కంప్యూటర్ ఆపరేటర్లు సమగ్రవంతంగా పూర్తి చేయాలని మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం రామాయంపేటలో జరుగుతున్న డాటా ఎంట్రీని ఎంపీడీవో ఉమాదేవి, తహసీలార్ రజినీకుమారితో కలిసి పరిశీలించారు. ఆన్‌లైన్ నమోదులో అవకతవకలు రావొద్దని హెచ్చరించారు. ప్రతి ధరఖాస్తును పూర్తిగా పరిశీలించి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏదైనా సమస్యలుంటే తహసీల్దార్, ఎంపీడీవోను సంప్రదించాలని ఆర్డీవో సూచించారు.నిజాంపేటలోని తహసీల్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ సందర్శించి, దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సురేశ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

గోపాలమిత్రలు అందుబాటులో ఉండాలి

- పశుగణాభివృద్ధి ఈవో రాంజీ

పశుగణాభివృద్ధి ఈవో రాంజీని సన్మానిస్తున్న గోపాలమిత్రలు

మున్సిపాలిటీ, జనవరి 10 : పాడి రైతులకు గోపాలమిత్రలు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని జిల్లా పశుగణాభివృద్ధి ఈవో డాక్టర్ రాంజీ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన రాంజీ మెదక్‌లోని ఉమ్మడి జిల్లా డీఎల్‌డీఏ కార్యాలయంలో ఈవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాంజీని గోపాలమిత్రలు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చిల్వెర పాఠశాలలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

అల్లాదుర్గం, జనవరి 10 : మండలంలోని చిల్వెర ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్స్ హెచ్ఎంలు ధనుంజయ, లక్ష్మణ్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి రాంజ్యానాయక్, నాయకులు కిష్టయ్య, నాగరాజు, సత్యనారాయణ, అశోక్, అలీమొద్దీన్, రాజు, దుర్గాగౌడ్, ఆంజనేయులు, దుర్గాప్రసాద్, హేమలత పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. జరభద్రం.!

మెదక్, జనవరి 10 (నమస్తే తెలంగాణ) : సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళ్తారు. పిల్లలకు సెలవులు ఉండడంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊర్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ బి.బాలస్వామి సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ఈ విషయంలో మెదక్ జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.

పోలీసువారి జాగ్రత్తలు పాటించండి: మెదక్ ఎస్పీ బాలస్వామి

డాక్టర్ బాలస్వామి, ఎస్పీ

ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులకు తెలపాలి. పోలీసులు మీ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్లపై నిఘా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రజలు కాలనీలు, ఇండ్లు, పరిసరాలు, షాపింగ్ మాల్స్‌లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. – ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి తమ ఇంటి పరిసరాలను గమనించాలని కోరాలని సూచించారు. విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లోని బంగారు నగలు, నగదు ఉంటే, వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని ఎస్పీ బాలస్వామి తెలిపారు. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా మెదక్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ బాలస్వామి సూచించారు.

ఘనంగా మైనంపల్లి పుట్టిన రోజు

ఏడుపాయల్లో మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు వేడుకలు

మెదక్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి హన్మంతరావు పుట్టిన రోజు వేడుకలను మెదక్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రామాలయంలో పూజలు, మెదక్ చర్చిలో, పిట్లంబేస్‌లోని దర్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్‌రావ్, పవన్, కౌన్సిలర్లు లింగం, శేఖర్, లక్ష్మీగౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, జనవరి10: నిజాంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ రెడ్డి, మహేందర్, మారుతి, నరేందర్, నసీరోద్దిన్, భూమాగౌడ్, మహేశ్, బాలయ్య ఉన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట, జనవరి 10 : మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టిన రోజు వేడుకలను ఏడుపాయల్లో బుధవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోవిందనాయక్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంతప్ప, రమేశ్‌గుప్తా, గౌస్ పాషా, పర్శ నర్సింహులు, నర్సింహులు గౌడ్, బాబర్ పటేల్, దేవేందర్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాములోరి అక్షింతలు

రామాయంపేట రెడ్డి కాలనీలో అక్షింతలు అందజేసిన కార్యకర్తలు

వెల్దుర్తి: నెల్లూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

రామాయంపేట, జనవరి 10: రామాయంపేటలోని రెడ్డి కాలనీ, దుర్గమ్మ బస్తీ, బీసీ కాలనీ కాలనీల్లో అయోధ్య రామయ్య అక్షింతలను బుధవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇంటింటికి వెళ్లి అందజేశారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, జనవరి 10. అయోధ్యలో రామయ్య ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా గ్రామగ్రామానికి చెందిన పంపిన బాలరాముని అక్షింతలను బుధవారం మండలంలోని నెల్లూర్ గ్రామంలో భక్తులు ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామానికి భక్తులు రాజు, నెల్లూర్, నారాయణరెడ్డి, శ్రీధర్, వెంకట్, తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, బాబులతో పాటు పలువురు కాషాయ జెండాలు ధరించి, శ్రీరామ నామస్మరణ చేస్తు ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు.

రామయ్య అక్షింతలు పంపిణీ...

వెల్దుర్తి మండలంలోని నెల్లూర్ గ్రామంలో అయోధ్యరామయ్య అక్షింతలను బుధవారం గ్రామస్తులు రాజు, నెల్లూర్, నారాయణరెడ్డి, శ్రీధర్, వెంకట్, తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, బాబు తదితరులు ఇంటింటికీ పంపిణీ చేశారు.

హిందీతోనే దేశ సమైక్యత

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 10 : జాతీయ భాష హిందీతోనే దేశ సమైక్యత సాధ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ అన్నారు. విశ్వహిందీ దివాస్ పురస్కరించుకొని బుధవారం కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వస్తాయన్నారు. ప్రజలను ఐక్యతగా ఉంచే శక్తి హిందీ భాషకు ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సింహారెడ్డి, అధ్యాపకులు అన్నపూర్ణ, సుధాకర్, ప్రవీణ్, చంద్రశేఖర్, శరత్‌రెడ్డి, వేణుగోపాల్‌శర్మ, హరిత, తిరుమల్‌రెడ్డి ఉన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, జనవరి10 : మండలకేంద్రంలో ఎస్టీయూ క్యాలెండర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసిమేట్ అధ్యక్షుడు బొడ్ల శ్రీనివాస్, మండలాధ్యక్షుడు నందయ్యగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు శంకర్, సుధీర్, ఆనంద్, వెంకటేశ్, కుమార్, విఠల్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

తూప్రాన్, జనవరి 10 : విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ పిలుపునిచ్చారు. తూప్రాన్ మండలం మల్కాపూర్‌లో ఉపసర్పంచ్ పంజాల ఆంజనేయులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూస్, టై, బెల్టు, ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవీనవీన్, ఏఎంవో సుదర్శనమూర్తి, ఎంపీటీసీ వెంకటమ్మ, ఎంఈవో బుచ్యానాయక్, గెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుమోహన్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నేత మహేందర్‌రెడ్డి, ఎస్సై శివానందం, నోడల్ అధికారి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు యాదగిరి పాల్గొన్నారు.

బైక్‌కు నిప్పు పెట్టిన దుండగులు

బైక్‌ను పరిశీలిస్తున్న ఎస్సై రవికాంత్‌రావు

శివ్వంపేట, జనవరి 10: అనుమానాస్పదస్థితిలో బైక్ దగ్ధమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధి లో జరిగింది. ఎస్సై రవికాంత్ రావు తెలిపిన వివరాలు.. పెద్దగొట్టిముక్క గ్రామంలో దాసరి నర్సింహులుకు చెందిన బైక్ టీఎస్35ఎఫ్3892ను బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 10: వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూములను హైకోర్టు భవన నిర్మాణానికి కేటాయించొద్దని ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్‌లో ఏబీవీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్, విజ్ఞాన్, కార్తికేయ, సత్యవర్షిత్‌తో కలిసి మాట్లాడారు. ఆగ్రో బయో యూనివర్సిటీ పార్కులో హైకోర్టు భవన నిర్మాణానికి జీవో 55తో సుమారు 100 ఎకరాల భూమిని కేటాయించడాన్ని ఏబీవీపీ వ్యతిరేకిస్తున్నదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి భూముల కేటాయింపు జీవో వెనక్కి తీసుకోవాలన్నారు.

రేపు ఇసుక వేలం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 10: సీజ్ చేసిన ఇసుకను ఈనెల 12న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతుల్లేకుండా మెదక్ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 140 మెట్రిక్ టన్నుల ఇసుక డంపులను డిసెంబర్ 30న మైనింగ్, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఆసక్తి గల వారు 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఏదైన బ్యాంకులో రూ.5 వేల డీడీ కట్టి, తహసీల్ కార్యాలయంలో అందజేసి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

మున్సిపల్ ఉద్యోగి ఆత్మహత్య

పెంటయ్య (ఫైల్)

రామాయంపేట, జనవరి 10: మున్సిపల్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేటలోని హరిజన బస్తీకి చెందిన గడ్డ పెంటయ్య (40) మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. కొన్ని రోజులుగా తీవ్ర మనస్తాపంతో ఉన్నాడు. మంగళవారం రాత్రి ఇంట్లో ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబీకులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇరుముడితో శబరిమలైకి

రామాయంపేట/ శివ్వంపేట, జనవరి 10 : రామాయంపేట మండలం కోనాపూర్‌కు చెందిన అయ్యప్పస్వాములు బుధవారం శబరిమలైకి తరలివెళ్లారు. గురుస్వాములు వెంకట్ రామ్మోహన్‌శర్మ, సంతోష్‌రాజ్‌శర్మ, రామచంద్రం, స్వాములు చంద్రశేఖర్, చంద్రమౌళి, శ్రావణ్, సతీశ్‌కృష్ణ, కృష్ణ కాంత్, సాయికిరణ్, వెంకటసురేశ్, రాహుల్ వెళ్లారు. శివ్వంపేట మండలం పోతులబొగుడ గ్రామంలో అయ్యప్పమాలధారులు దీక్షలు ముగించుకొని శబరిమలకు బయలుదేరారు. అయ్యప్పస్వాముల వెంట జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, సర్పంచ్ హరికిషన్‌రావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ ఉన్నారు.

నేడు వడ్డె ఓబన్న జయంతి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 204వ జయంతిని కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా ప్రకటనలో తెలిపారు.

పాఠశాలల్లో ఎంపీపీ తనిఖీ

అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ స్వరూప

వెల్దుర్తి, జనవరి 10 : మండలంలోని నెల్లూర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఎంపీపీ స్వరూప తనిఖీ చేశారు. పాఠశాలలో రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో సరుకుల నిల్వలను పరిశీలించి, టీచర్‌కు సూచనలు చేశారు. ఎంపీపీ వెంట ఎంపీవో విఘ్నేశ్వర్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ బాబు, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

రామాయంపేట, జనవరి 10 :పారిశుధ్య కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనివాస్ కోరారు. బుధవారం రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు.